క్లుప్తంగా

ఎంపీ సంజయ్ కాన్వాయ్‌పై దాడి సరికాదు

సుభాష్‌నగర్: కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కాన్వాయ్‌పై ఇటీవల కాంగ్రెస్ నాయకులు కోడిగుడ్లతో దాడి చేయడం సరికాదని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాని మోదీ చరిష్మా, బీజేపీ ఎదుగుదలను ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారన్నారు. దాడికి పాల్పడిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారన్నారు. పొన్నం ప్రభాకర్‌కు దమ్ముంటే బండి సంజయ్‌పై ఎంపీగా పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



ఖలీల్‌వాడి: నగరంలోని బీఆర్‌ఎస్‌కు చెందిన పలువురు నాయకులు బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి దీప్‌దాస్‌మున్షి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, మాజీ కార్పొరేటర్లు రాజేంద్రప్రసాద్, పురుషోత్తంగుప్తా, నరేందర్, బంటు బలరాం, పవన్, మహాదేవ్ పాటిల్, బాలరాజు, ప్రతాపరుద్ర, వేణు, జగన్, మనీ, శివప్రసాద్, గంగాధర్‌గౌడ్, భక్తవత్సలంనాయుడు పాల్గొన్నారు.

తైక్వాండో బెల్ట్‌ల ప్రదానం



నిజామాబాద్‌నాగారం: జేసీఐ ఇందూర్, నిజామాబాద్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల తైక్వాండో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు బెల్ట్స్, సర్టిఫికెట్లను తైక్వాండో చైర్మన్ బస్స లక్ష్మి నర్సయ్య బుధవారం అందజేశారు. నగరంలోని బస్వాగార్డెన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జేసీఐ జోన్ అధికారి నయన్, బంగారి వీరబ్రహ్మం, వెంకట రమణగౌడ్, మనోజ్ కుమార్ ఉన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



ధర్పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. 20 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి సురేష్ బాబు తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ మాలతి పర్యవేక్షించారు.

డిచ్‌పల్లి: మండలంలో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్ష కేంద్రాల్లో బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు 28 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ ముత్తెన్న తెలిపారు. పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్‌స్క్వాడ్ నారాయణ, డిచ్‌పల్లి తహసీల్దార్ ప్రభాకర్ సందర్శించి, పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి



నిజామాబాద్ రూరల్: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ట్రెయినీ ఐఏఎస్ అధికారి కిరణ్మయి అన్నారు. గుండారం,తిర్మన్‌పల్లి గ్రామాల్లో బుధవారం ఆమె పర్యటించారు. గ్రామాల్లో తడి, పొడి చెత్త సేకరించే విధానంపై హర్షం వ్యక్తం చేశారు. ఆమె వెంట డీఎల్‌పీవో శ్రీనివాస్, ఎంపీవో మధురిమ, గుండారం పంచాయతీ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి

ఖలీల్‌వాడి: బీడీ కార్మికులకు కనీస వేతనం అందించాలని నిజామాబాద్ బీడీ మజ్దూర్‌సంఘ్ నాయకులు కోరారు. ఈమేరకు సంఘ ప్రతినిధులు తాహెర్‌బిన్‌హందాన్ నేతృత్వంలో బుధవారం కంఠేశ్వర్‌లోని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి నివాసంలో ఆయనను కలిసి కార్మికుల సమస్యలను విన్నవించారు. ఎమ్మెల్యే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్వామి, రాజన్న ఉన్నారు.

నియామకం



ఇందల్వాయి: ఇందల్వాయి పీహెచ్‌సీ వైద్యవిస్తరణ అధికారి శంకర్ ఇటీవల ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం ఐఎన్‌టీయూసీ–3194 సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షుడు నటరాజన్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్ సింగ్, ఆరోగ్య కేంద్ర సిబ్బంది బుధవారం శంకర్‌కి అభినందనలు తెలిపారు.

పారిశుధ్య నిర్వహణ ఇలాగేనా?

నగరంలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. పట్టించుకునేవారు లేక డ్రెయినేజీలు వ్యర్థాలతో నిండిపోయాయి. రోడ్లపక్కన చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో పరిసరాలు అధ్వానంగా మారడంతోపాటు దుర్గంధం వెదజల్లుతోంది. అయినా నగర మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



నగరంలో వ్యర్థాలతో నిండిన డ్రెయినేజీ

కార్పొరేషన్ రిపోర్ట్

- నగరంలో రోడ్ల పక్కనే చెత్తకుప్పలు
- డ్రెయినేజీల్లో పేరుకుపోయిన వ్యర్థాలు
- పట్టించుకోని అధికారులు

నిజామాబాద్‌నాగారం: నగరంలో పారిశుధ్యలోపం కారణంగా పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్‌లోని సానిటేషన్ విభాగంలో అధికారులు ఇష్టారీతిన వ్యవహరించడంతో పారిశుధ్య నిర్వహణను పట్టించుకునేవారు కరువయ్యారు. దీంతో నగరంలోని డ్రెయినేజీలను సక్రమంగా తీయకపోవడంతో వ్యర్థాలు అలాగే ఉండిపోతున్నాయి. రోడ్లపైన చెత్త రోజుల తరబడిగా ఉండడంతో పశువులకు ఆహారంగా మారుతుంది. దీంతో పరిసరాలు అధ్వానంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

నగరంలో ఆరు జోన్లు..

నిజామాబాద్ నగరంలో 60 డివిజన్లు ఉన్నాయి. వీటి పరిధిలో ఆరు జోన్ కార్యాలయాలు ఉన్నాయి. జోన్–1(నాందేవ్‌వాడ), జోన్–2(గోల్‌హనుమాన్), జోన్–3(పెద్దబజార్), జోన్–4ఎ(రాజీవ్‌గాంధీ ఆడిటోరియం), జోన్–4బి(కంఠేశ్వర్), జోన్–5(అర్సపల్లి)ఉన్నాయి. ఒక్కో జోన్‌కు సానిటేషన్ ఇన్‌స్పెక్టర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉంటారు. దీంతోపాటు ఒక్కో జోన్ పరిధిలో 10 డివిజన్లు ఉండగా, అంటే డివిజన్‌కు ఒక్కరు చొప్పున జవాన్‌లున్నారు. కార్మికులు సుమారుగా 1200మంది వరకు విధులు నిర్వహిస్తున్నారు. ప్రతినిత్యం ఆయా డివిజన్‌పరిధిలోని కాలనీల్లో మురుగుకాలువలు శుభ్రం చేయడంతోపాటు, చెత్తాచెదారం తొలగిస్తుంటారు.

పరికరాలు లేక ఇక్కట్లు..



పారిశుధ్య కార్మికులు చెత్తను తొలగించే పరికరాలు సరిపడ లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా పార, చెత్త బుట్ట, చెత్త ట్రాలీలు తదితర పరికరాలు సరిపడ లేకపోవడంతో కార్మికులు డ్రెయినేజీలోని మురుగునీరు తీయడానికి ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో పరికరాలు లేకపోవడంతో కార్మికులు పనులు చేయడం లేదు. దీంతో చెత్తాచెదారం పేరుకుపోయి పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి.

విధుల్లో నిర్లక్ష్యం..

నగరంలో పారిశుధ్యంను పర్యవేక్షణ చేయాల్సిన ఆయా జోన్‌లకు సంబంధించిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కార్మికుల విధుల విషయంలో తీసుకుంటున్న శ్రద్ధ, వారికి పరికరాలు అందించడంలో చూపించడం లేదని పలువురు పేర్కొంటున్నారు. చెత్తను తొలగించడానికి సరిపడ పరికరాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు పారిశుధ్య కార్మికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా జోన్‌లకు సంబంధించిన అధికారులు ఇలా వచ్చి అలా వెళుతున్నారని కార్మికుల సమస్యలను గాలికి వదిలేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



నగరంలోని జోన్‌–3లో రోడ్డు పక్కన చెత్తాచెదారం

కొత్త పరికరాలు అందిస్తాం..

సానిటేషన్ విభాగంలో కార్మికులకు సరిపడ పరికరాలు లేవు. కొత్త పరికరాలు త్వరలో తీసుకువస్తాం. ఇప్పటికే వీల్‌బ్యారెల్స్ తెప్పించాం, కానీ అవి నాసిరకంగా ఉండడంతో పంపిణీ చేయలేకపోయాం. ఆయా జోన్‌ల పరిధిలో సాధ్యమైనంత వరకు పరిసరాలు శుభ్రంగా ఉంచడానికి చర్యలు తీసుకుంటున్నాం. పని చేయని వారిపై చర్యలు ఉంటాయి. – సాజిత్ అలీ, ఎంహెచ్‌వో, నిజామాబాద్

నేటి చిత్రం.. నిర్వహణ లేక నిర్వీర్యం

నగర పాలక సంస్థ ప్రతి ఏటా స్వచ్ఛ భారత్, స్వచ్ఛ సర్వేక్షన్ కింద నగరంలోని ప్రధాన కూడళ్లు, కాలనీల్లో తడి చెత్త, పొడిచెత్త, హానికర చెత్తకోసం డబ్బాలను ఏర్పాటు చేస్తున్నారు. కానీ సిబ్బంది వాటిని పట్టించుకోకపోవడంతో డబ్బాలు పగిలిపోతున్నాయి. డబ్బాలను వినియోగించకుండా ప్రతియేటా ప్రజాధనం వృథా అవుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్త చెత్త డబ్బాలను ఏర్పాటు చేసి, వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. – సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్



గంగాస్థాన్ వద్ద ధ్వంసమైన చెత్త డబ్బాలు

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం





నగరంలో విద్యార్థుల ప్రాజెక్టులను తిలకిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్.. మేయర్ నీతూకిరణ్..

డిచ్‌పల్లి/సిరికొండ/జక్రాన్‌పల్లి/నిజామాబాద్ సిటీ/మోపాల్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థల్లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు పాఠశాలల్లో విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు ఏ ర్పాటు చేసి, ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. శాస్త్రవేత్త, నోబెల్ అవార్డు గ్రహీత సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు 'శాస్త్రీయ దృక్పదం– నేటి అవసరం' అనే అంశంపై మండల స్థాయి ఉప న్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. జేవీవీ జిల్లా అధ్యక్షుడు నర్సింలు, సొసైటీ చైర్మన్ కే.రామకృష్ణ మాట్లాడుతూ.. సైన్స్ ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు..



మల్లారం జెడ్పీహెచ్ఎస్‌లో..



నగరంలోని ఆర్యసమాజ్ పాఠశాలలో..



గాయత్రినగర్‌లో..



ధర్మారం(బి) పాఠశాలలో..



సిరికొండ మోడల్ స్కూల్‌లో..



తొర్లికొండ పాఠశాలలో..

వ్యవసాయ డిగ్రీ కళాశాల మంజూరుపై హర్షం

తెయూ(డిచ్‌పల్లి): నిజామాబాద్ జిల్లాకు వ్యవసాయ డిగ్రీ కళాశాల మంజూరుపై తెలంగాణ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి సంఘం అధ్యక్షుడు పుప్పాల రవి, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. తెయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద బుధవారం తెయూ పరిశోధక విద్యార్థి సంఘం, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ డిగ్రీ కళాశాల మంజూరుతో జిల్లావాసుల దశాబ్దాల కోరిక నెరవేరిందన్నారు. నాయకులు కొమిర శ్రీశైలం, రాజేందర్, తర్ల లక్ష్మణ్, వినయ్, భాస్కర్, బాలాజీ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు



నిజామాబాద్ సిటీ: నగరంలోని కోటగల్లి మార్కండేయ మందిరంలో భక్త మార్కండేయ ప్రాణప్రతిష్ఠ ఉత్సవాల్లో భాగంగా బుధవారం నాలుగోరోజు సుహాసినులుశ్రీచక్ర కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. నేడు ఆలయంలో మార్కండేయ విగ్రహ రాజగోపుర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాలు ఉదయం 4గంటల నుంచి జరుగుతాయని భక్తులు తరలిరావాలని నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకట నర్సయ్య కోరారు.

ఘనంగా 108 కలశాల పూజలు



నిజామాబాద్ సిటీ: నగరంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయం(కిషన్‌గంజ్)లో బుధవారం మహా కుంభాభిషేకం కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు 108 కలశాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కంచి పీఠం నుంచి వచ్చిన శ్రీ రామశర్మ, వారి బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

గణేశ్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు



నిజామాబాద్ సిటీ: నగరంలోని పలు గణేష్ ఆలయాలలో బుధవారం సంకష్టహర చతుర్థి పురస్కరించుకుని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా వారికి అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఘనంగా రామాలయ వార్షికోత్సవం



సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు గ్రామంలో గల రామాలయంలో బుధవారం ఆలయ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

వైభవంగా పద్మనాభస్వామి బ్రహ్మోత్సవాలు

నిజామాబాద్ రూరల్: మండలంలోని మల్కాపూర్(ఎ)లక్ష్మపూర్ వీడీసీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లక్ష్మీఅనంత పద్మనాభస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ధ్వజారోహణము నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాద వితరణ చేశారు.

నగరంలో ట్రాఫిక్ మళ్లింపు

ఖలీల్‌వాడి: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ విజయ సంకల్ప యాత్ర ముగింపు సభకు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లించినట్లు సీపీ కల్మేశ్వర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సభ మధ్యాహ్నం 2 గంటలకు జరుగనుండగా.. ఆ సమయంలో బోధన్ నుంచి వచ్చే వాహనాలను అర్సపల్లి రైల్వే గేటు మీదుగా కొత్త కలెక్టరేట్ వైపునకు మళ్లించనున్నారు. మీటింగ్ జరిగే సమయంలో ఆర్టీసీ బస్టాండ్ నుంచి బయలుదేరే వాహనాలను తిలక్‌గార్డెన్, రైల్వే స్టేషన్ మీదుగా, ఎన్టీఆర్ చౌరస్తా జంక్షన్ వైపు నుంచి వెళ్లాల్సి ఉంటుంది. అలాగే నిఖిల్ సాయి హోటల్ వైపు నుంచి వచ్చే వాహనాలు కోర్టు చౌరస్తా నుంచి ఎన్టీఆర్ చౌరస్తా, జంక్షన్ నుంచి రైల్వే స్టేషన్, కంఠేశ్వర్ కమాన్ వైపు దారి మళ్లించబడుతుందన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,050	వెండి (కిలో)	74,000
22 క్యారెట్స్	59,060	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	70	పచ్చిమిర్చి	40	70
జీరకాయ	50	70	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
జిర్నికాయ	30	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	50	70
వంకాయ	45	65	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	60	80
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	35	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80	– సుభాష్‌నగర్		

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	భ్రమయుగం (తెలుగు) - 01.50, 7.40 ఈగల్ (తెలుగు) - 4.40.
స్క్రీన్-2	ఆర్టికల్ 370 (హిందీ) - 10.40, 4.30 ఊరుపేరు భైరవ కోన (తెలుగు) - 1.45, 10.30, హనుమాన్ (తెలుగు) - 7.30
స్క్రీన్-3	ఆర్టికల్ 370 (హిందీ) - 1.30, 7.20, 10.25 హనుమాన్ (తెలుగు) - 4.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆర్టికల్ 370 (హిందీ) - 1.00, 7.10, 10.35, సుందరం మాస్టర్ - 4.25
స్క్రీన్-2	సిద్ధార్థరాయ్ (తెలుగు) - 1.30, భ్రమయుగం (తెలుగు) 4.40, 10.40, ఊరి పేరు భైరవకోన (తెలుగు)-7.40
స్క్రీన్-3	క్రాక్ జీతేగా తో జీయేగా (హిందీ) - 10.05, 6.35, 9.55, తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతి - 1.25, ఊరి పేరు భైరవకోన (తెలుగు) 3.35
స్క్రీన్-4	ముఖ్యగమనిక (తెలుగు) - 1.05, మస్తు షేడ్స్ ఉన్నయ్‌రా 3.50, హనుమాన్ (తెలుగు) - 6.50, సుందరం మాస్టర్ (తెలుగు) 10.10
దేవి	హనుమాన్ (తెలుగు)
నటరాజ్	క్రాక్ జీతేగా తో జీయేగా (హిందీ)
లలితామహల్	భ్రమయుగం (తెలుగు)
విజయ్	ఊరు పేరు భైరవకోన (తెలుగు)

సంక్షిప్తం

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



నిజామాబాద్ సిటీ: నగరంలోని బర్కత్‌పుర రోటరీ కార్యాలయంలో బుధవారం అయిలాపూర్, ముబారక్‌నగర్ గ్రామాల విద్యార్థినులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ, క్లబ్ మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, క్లబ్ కార్యదర్శి ప్రసన్నకుమారి, బాబురావు, జితేంద్ర మలాని, గోపాల్ సోనీ, రాజుకుమార్ సుబేదార్, ధన్‌పాల్ శ్రీనివాస్, సతీష్ షాహ, జ్ఞాన ప్రకాష్, జుగల్ సోనీ, రాజేశ్వర్, గోవింద్ ఝువార్ పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం

ఇందల్వాయి: ఇందల్వాయిలో బుధవారం జరిగిన బీజేపీ కార్యకర్త మెండె అశోక్ తమ్ముడి వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకుడు ఈటెల రాజేందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్, నాయిడి రాజన్న, సవిత పాల్గొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు

ఖలీల్‌వాడి: కొంతమంది వ్యక్తులు తాము పోలీసులమని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాలు ఇలా.. నగరంలోని కసాబ్‌గల్లీకి చెందిన దివిటీ నరేష్ ఇటీవల సెల్‌ఫోన్‌లో ఓ ఆఫర్ కోసం రూ.2వేలు ఓ నెంబర్‌కు డబ్బులు పంపించాడు. వెంటనే అతడికి సుమారు రూ.18వేలు వచ్చాయి. కొందరు వ్యక్తులు ఫోన్ చేసి ఆ డబ్బులను తిరిగి పంపాలని, తాము పోలీసులమని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలిపారు. వారిపై చర్యలు తీసుకోవాలని రెండో టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



సిరికొండ/ఇందల్వాయి: సిరికొండ, ఇందల్వాయి మండలాల్లోని పలు బాధిత కుటుంబాలను, బాధితులను బుధవారం ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. అలాగే ఓ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, జెడ్పీటీసీ మాన్‌సింగ్, శ్రీనివాస్, సంతోష్‌రెడి పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలంలో..



ఇందల్వాయి: లోలం గ్రామంలో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంలో పేదల గుడిసెలు దగ్ధమయ్యాయి. దీంతో బాధిత కుటుంబాలను బుధవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పరామర్శించారు. తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.8 వేలు, నిత్యవసర వస్తువులతో పాటు ఎమ్మెల్యే సొంతంగా రూ.10వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. తహసీల్దార్ వెంకట్ రావు, శేఖర్ గౌడ్, భాస్కర్‌రెడ్డి, నవీన్ గౌడ్, వెంకట్ రెడ్డి, సుధాకర్, కర్పం మోహన్, గుట్ట గంగాధర్, రాజు ఉన్నారు.

మూగ జీవాల సంక్షేమానికి కృషి చేయాలి



మండల పశువైద్యాధికారికి ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న అదనపు కలెక్టర్

సుభాష్‌నగర్: మూగ జీవాల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం అదనపు కలెక్టర్ నేతృత్వంలో జిల్లా జంతు సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జంతువుల సంరక్షణకు కమిటీ చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. జంతు ప్రేమికులు వాటి సంరక్షణ చర్యల కోసం జిల్లా కమిటీకి విరాళాలు అందించవచ్చని తెలిపారు. జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో నెగ్గిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమోంటోలను బహూకరించారు. జిల్లా పశు వైద్యాధికారి జగన్నాథ చారి, సహాయ సంచాలకులు పాల్గొన్నారు.